# నీదీ-నాదీ

## చావా శివకోటి

కాళీపట్నం చూడరబాబూ!

చూడరబాబూ!

ఇది గోలుకొండ జిల్లా-

అది పంజగుట్టషలా!

చార్ మినార్ చూడూ-

అల్లదిగో టాంక్ బండు

అని ఢమరుకం వాయిస్తూ - పిల్లగాడికి పావలా తీసుకొని బొమ్మల సినిమాను చూపుతున్నాడు.

రేకువందుల్లో తలబుదూర్చి చెప్పింది వింటూ బొమ్మలు చూస్తున్నారు పిల్లలు.

ఈ బొమ్మలపెట్టె ఓనరుపేరు సూరిబాబు. ఈ సూరిబాబు వయస్సేమో ఏభైపైన. నెత్తి బాగా నెరిసింది. పలచబడింది. గడ్డం అసలు మొదటినుంచే మొలచివచ్చేది కాదు. ఇప్పుడు అలాగే ఉంది. ఈయన్ని చూసినప్పుడల్లా రంగమ్మ- నీది పేడి మొఖంమామా అని ఉడికిస్తుండేది—అలా ఉడికించుతూనే సూరిబాబుని ఒకనాడు బోలెడుసిగ్గుపడిపోయి. నన్ను మనువాడతావా? అని అడిగింది అడిగిందే తడవు ఒక్కసారి సూటిగా దాని కళ్ళలోకి చూసి అట్టాగే అనేసాడు నాలుగోనాడు గుళ్ళో తాళి కట్టాడు నాలుగేళ్ళు కాపురం సజావుగానే నడచింది. ఆ తరువాత పిల్లలు కావాలని పోరెట్టింది. మతో ఏడు చూసింది. కల్గలేదు. ప్రక్క ఇంట్లో ఉన్న ఫకీరయ్యతో లేచివెళ్ళిపోయింది. ఎందుకింత తొందరపడిందో ఎంత ఆలోచించినా అంతు చిక్కలేదు. సూరిబాబుకు. అయినా వెతికాడు. అదిగో అక్కడుంది, ఇదిగో ఇక్కడుంది, అన్నారు ఓ నెల రోజులు ఎంత తిరిగినా రంగి జాడ తెలియలేదు. వాళ్ళు చెప్పేవి అబద్ధాలని తేలిపోయింది. ఉత్తిలికి అలా చెపుతారనేది అర్ధమయింది. ఇలా రెండేళ్ళు గడచిపోయింది.

మళ్ళ పెళ్ళి చేసుకోవయ్యా సూరిబాబూ! నీకేం? వయసుంది. సంపాదించి దాన్ని పోషించుకోగలవు అన్నారు అమ్మలక్కలూ—బంధువులూ.

చేసుకున్నదే - పేడివాడ్నుకుని వెళ్ళిపోయింది గదా! ఆ సిగ్గుతో నేను చస్తూంటే మీగోలేందే? అని బాధపడేవాడు సూరిబాబు. అట్టాగే ఉండిపోయాడు. ఎవ్వరి మాటా వినలేదు. కూర్చొనితింటే కొండలాగవు గదా!

అట్టాగే అయింది సూరిబాబు పని- రంగమ్మని గురించి ఆలోచిస్తూ నాలుగేళ్ళ-గడపదాటకుండా తినేసాడు. ఇక పని చేయకపోతే నాలుగు వేళ్ళు నోట్లోకి వెళ్ళడం కష్టం అనేది ఒక ప్రొద్దుటఅర్థమయింది. ఏదో ఒకటి చేయాలి అనుకున్నాడు దృఢంగా ఉన్న గుడిసె ముందు బొమ్మల బండి కనిపించింది. అదీ సూరిబాబుదే- ఒకతనికి అప్పుగా రెండొందలిస్తే తీర్చలేక దాన్ని కూడపెట్టెళ్ళాడు. ఆ తరువాత అసలతను ఏమయ్యాడో ఏమిటోకూడా తెలియలేదు. దాన్ని దగ్గరకెళ్ళి పరిశీలించి చూసాడు ఏదో ఆశ మెదిలింది. దాన్ని బాగుచేయించాడు కొత్త బొమ్మల్ని అందంగా లోపల చుట్టాడు. లట- పొట్టకూటి ఆట ప్రారంభించాడు.

మొదటి రోజులలో కొంచెం చిరాకనిపించింది. ముగ్గుర్ని ఒక్కసారి చూపించుతూ చెప్పడం తలా అణా వసూలు చేయడం. తిరిగి చూపడం.

కానీ - ఇదే రాను రాను అలవాటయింది. ఆ అలవాటే జీవనాధారమైంది.

ఈలోపు సూరిబాబు గుడిసె ప్రక్కన చిన్న చిన్న గుడిసెలు నాల్గయిదు వెలసినయి.

ప్రక్క గుడెసిలో ఉన్న మల్లమ్మతో కొద్దిగా పరిచయంకూడా ఏర్పడింది.

మల్లమ్మేమో-పొద్దుటే రెండిళ్ల పాచిపని చేసి పట్నం కాలేజీ పోరగాళ్ళకు పెద్దతట్టనిండా క్యారేజీలు మోసుకెళ్తది- వాళ్ళు తినగ మిగిలిందంతా గంటకొట్టి పాపలాకింత చొప్పున పెద్ద వాళ్ళకూ, పేద వాళ్ళకూ అమ్ముకుంటుంది అట్టా నాల్గయిదు రూపాయలు బాగనే గిడతాయి రోజూ-

మల్లమ్మ వయసిప్పుడు ముప్ఫయిఅయిదు.

రంగు దొర రంగు. ముక్కూ మొఖం పరవాలేదు. రాయిలాంటి వొళ్ళు చూసేందుకు కొంచెం మొరటుగా అనిపించినా ఆ మొరటుదనంలోకూడా మొగలి పొద వాసన కమ్మగా అనిపిస్తుంది.

మల్లమ్మకు అప్పటికి మూడు మనువులు ముడిపడిపోయినయి.

ఇద్దర్ని అదిదే వదిలేసింది. అక్కరలేదని నిజానికి వాళ్ల తాగుబోతు సచ్చినోళ్ళే.

ఒకడు మాత్రం-మల్లమ్మని పక్కసూపులు సూస్తోందని అని చాపబాది పక్క పేటకు పరారయిపోయి అక్కడ ఒకదాన్ని మనువాడాడు. ఈ ముగ్గురితో మొత్తంమీద పదేనిమిదేళ్ళు సంసారం చేసింది. ఏ వెధవా మల్లమ్మ కడుపున ఇంత నలుసు వెయ్యలేకపోయాడు. ఇట్టాంటోళ్ళతో విసిగి వికారంగానే ఉంటూండి పాపం.

ఒకనాడు మల్లమ్మే సూరిబాబుతో అంది.

కలిసుందామేంటి? అని.

"అంటే?" అడిగాడు సూరిబాబు.

"మనం ఇద్దరమే గదా! రెండు గుడిసెలెందుకు? రెండు పొయ్యిలెందుకు రెండుదపాలెందుకు ఒక్కదాంట్లోనే కాలక్షేపం చేస్తేపోలా? నెలకో ముప్పయి ఒక గుడిసెకు అద్దెకూడా వత్తది అంది ఇదమరచి-

ఎందుకోగానీ మాటాడలేక పోయాడు సూరిబాబు.

ఏదో ఒకటి తేల్చి చెప్పరాదూ? అంది విలేసి ఒకనాడు జారిపోతున్న బిగిః అలవోకగా చూపుతూ.

అయినా సూరిబాబు ఇదిగో మల్లమ్మా ఇడిగానే ఉంటూ కలిసి ఉందాం ఏమంటవు? అన్నాడు సూరిబాబు.

"అదెట్లాగంట?" అడిగింది మల్లమ్మ.

చెప్త. ఎవరికివారే ఉందాం. ఒకరికొకరం ఆసరాగా మాత్రం ఉందాం. నువ్వు కాదు కక్కసం అంటే-మగడూ పెళ్ళాంలా ఉందమన్నా నా కిష్టమే. కానీ బయట నా కొడుకులకు మనం ఒకటని తెలియాల్సిన పనిలేదు. కాని దగ్గరగా ఉందాం. ఒకరికొకరం అండగా ఉంటూ ఒక్కరిగానే ఉందాం. ఏ దంపతులయినా అంతేగదా!

కాకపోతే. వాళ్ళకు లేని అవకాశం మనకుంటది. అదేంటో తెలుసా? ఒకవేళ్ళ మనకు అభిప్రాయబేధాలొచ్చి విడిపోయినా-ఫలానావిడ పోయినారు. తెగ తెంపులయిందని ఎవ్వరూ చెప్పుకోరు. అర్థమూకాదు. అన్నాడు

మల్లమ్మకిది అర్థం కాలేదు.

సూరిబాబువంక ఆదోలా చూసింది-

"నీ యిష్టం" అని అనలేదు మల్లమ్మ- కానీ సూరిబాబును బాగా కావాలని కోరుకుంది. అందుకే చూద్దాం అంది మెల్లగా.

"నేను చూసుకుంటానులే మిగతాది" అని ఆరుబయట ఉన్న యీత చాపను గుడిసెలోకి మార్చాడు.

మరి నా సాపనేం చేయను? అని నెత్తి గోక్కుంది. మల్లమ్మ.

నీకు ఏరే సాపెందుకుగానీ ఇట్టారా! అని పిలిచాడు ఆప్యాయంగా సూరిగాడు

ఏంటోనని లోనికొచ్చింది. ఓలమ్మో! వాడి జిమ్మడ. చానా ఊసున్న సచ్చినోడే నట్టుంది. అనుకొని మురిసిపోతూ గుడిసెలో జొరబడింది మల్లమ్మ. ఆ తెల్లారి జరిగిన దాని పోరనూ హితనేతగా అమ్మిపారేసాడు సూరిబాబు. చిలకా గోరెంకలలా, ఇద్దరూ కలిసి ఉన్నారు.

*